

19 వ వసంతంలోకి ...

సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

మంగళవారం,9 డిశంబర్ 2025

8 పేజీలు


# గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

- కోలంకలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన మంత్రి సుభాష్





**కాజులూరు,మేజర్‌న్యూస్ :** దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.కాకినాడ జిల్లా కాజులూరు మండలంకోలంకగ్రామంలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి సుభాష్ శ్రీకారం చుట్టారు. గ్రామాల పరిశుభ్రత, పారిశుధ్యం కోసం ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా మంజూరైన 5 ట్రాక్టర్లు, ట్రక్కులు మంత్రి స్వయంగా ప్రారంభించి ఆయా పంచాయతీలకు అందజేశారు. మండలంలోని కోలంక,శీల,మంజేరు,కుయ్యేరు, దుగ్గుదూరు గ్రామపంచాయతీలకుట్రాక్టర్లు అంద జేశారు. రామచంద్రపురం నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్నామని ఈసందర్భంగా మంత్రి సుభాష్ వెల్లడించారు. నియోజకవర్గానికి మరిన్ని నిధులుత్వరలోమంజూరుకానున్నాయని పేర్కొన్నారు.

**రూ.85 లక్షలతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన..**
కోలంక గ్రామంలో ఆర్అండ్‌బి

- తరువాయి 2లో..

# గోదావరి పుష్కరాల నాటికి కోట సత్తెమ్మ తల్లి ఆలయ ఆధునికీకరణ పనులు పూర్తి

- మంత్రి కందుల దుర్గేష్
- అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తుల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ
- నిడదవోలు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా ఆశీర్వదించాలని ప్రార్థన



**నిడదవోలు, మేజర్‌న్యూస్ :** కోట సత్తెమ్మ ఆలయ ఆధునికీకరణ పనులు చేపట్టి గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సోమవారం నిడదవోలు రూరల్ మండలంలోని తిమ్మరాజుపాలెం లోకొలువైన కోటసత్తెమ్మతల్లి దేవాలయాన్ని తిరునాళ్ళ సందర్భంగామంత్రికందుల దుర్గేష్ దర్శించుకున్నారు. శంఖ చక్ర గద అభయ హస్త యజ్ఞోపవీతధారిణిగా ఏకశిలా స్వయంభూ విగ్రహంతో త్రిశక్తి స్వరూపిణిగా ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారికి మంత్రి దుర్గేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి సారె సమర్పించారు.భక్తుల పాలిటకొంగు బంగారంగా విరాజిల్లుతున్న అమ్మవారిదర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యం కోసం కోటసత్తెమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. అనంతరం నిడదవోలు పట్టణంలో వేంచేసి ఉన్న నంగాలమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిపూలు, పళ్లు సమర్పించారు.ఈ సందర్భంగా మేళతాళాలు,వేదమంత్రోచ్ఛరణల మధ్య కోటసత్తెమ్మ ఆలయ అధికారులు, వేద పండితులు మంత్రి దుర్గేష్‌కు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి దుర్గేష్‌తో పాటు నిడదవోలు మున్సిపాలిటీ చైర్మన్‌భూపతిఆదినారాయణను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నిడదవోలు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా ఆశీర్వదించాలని స్థానికంగా కొలువైన శక్తి స్వరూపిణులు కోటసత్తెమ్మ తల్లి, నంగాలమ్మ తల్లిని మంత్రి దుర్గేష్ ప్రార్థించారు.

# ప్రతి అర్జీని పరిశీలించి క్షేత్రస్థాయిలో సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్




**అమలాపురం,మేజర్‌న్యూస్ :** ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పూర్తిగా విచారించి అర్జీదా రులకశ శత శాతం పరి ష్కార మార్గాలు సంతృ ప్తికర స్థాయిలో అందించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్ర మాన్ని జిల్లా స్థాయిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు చేరువగా సుపరి పాలన లక్ష్యంగా మండల డివిజన్ జిల్లా స్థాయిలలో ప్రజా ఫిర్యా దుల పరిష్కార వేదిక కార్యక్రమాలు అధికారులతో కలిసి నిర్వహించి కలిసి అర్జీదారుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మొత్తం 265 అర్జీలు వచ్చాయి. వీటిని నిర్దేశగడుపులోగా

- తరువాయి 2లో..

# కలెక్టరేట్ పీజీఆర్ఎస్‌లో 213 అర్జీలు స్వీకరణ

- అవగాహన పెంపు ద్వారా సమస్యలకు శాశ్వత పరిష్కారం
- క్షేత్ర స్థాయిలో పిజిఆర్ఎస్ నిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పించాలి -కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం213అర్జీలు స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. రెవెన్యూ, సర్వే సంబంధిత అర్జీలు అత్యధికంగా వచ్చాయని పేర్కొన్నారు. ప్రజలు క్షేత్ర స్థాయిలో అర్జీలు సమర్పించేందుకు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రీవెన్స్‌లో అందిన అర్జీలను శాఖాధిపతులు పర్యవేక్షణ లో పెండింగ్ లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు.ధాన్యం సేకరణ విషయంలో రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దృష్టి సారించారు. తేమశాతంపేరిటరైతులకు నష్టం కలగకుండా పరిశీలించాలని సూచించారు. యూరియాసరఫరా పుష్కలంగా అందుబాటులో ఉన్నందున రైతులకు సరైన సమాచారం ఇవ్వాలని రైతుసంక్షేమంపై అధికారులు చురుకుగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనలో అందిన ప్రజాఅర్జీలను వేగంగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.సంక్షేమ వసతి గృహాల్లో పారిశుద్ధ్యం మెరుగు పరచాలని, ఎంపీడీవోలు

- తరువాయి 2లో..

# రావులపాలెం అరటి మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి



- రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, వే బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందిస్తాం
- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** రావులపాలెం అరటిమార్కెట్‌యార్డ్ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన ఆకుల రామకృష్ణ మార్కెట్ యార్డును పరిశీలించారు.రైతులతో మాట్లాడారు. మార్కెట్ యార్డులో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ యార్డు అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు.

- తరువాయి 2లో..

# ఏజెన్సీలో అక్రమ మైనింగ్‌లు నిలుపుదల చేయాలి





**రంపచోదవరం, మేజర్ న్యూస్ :** రంపచోదవరం ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ మైనింగ్ లు నిలుపుదల చేయాలని, నరసాపురం మెటల్ క్వారీ బాధితులకు న్యాయం చేయాలని, తప్పుడు నివేదికలు ఇస్తున్న ఎమ్మార్వో, మైనింగ్ ఏడి పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు డిమాండ్ చేసారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో నడుస్తున్న అక్రమ మైనింగ్‌లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం పాడేరు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. రంపచోదవరం మండలం నర్సాపురం వద్ద నల్లరాయి క్వారీ వల్ల జరుగుతున్న నష్టం గురించి వివరంగా తెలియజేయడం జరిగింది. అదే విధంగా కొయ్యూరు మండలంలోని బక్కులూరు పంచాయతీ పరిధిలోని అక్రమ రంగు రాళ్ళ మైనింగ్‌పై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షుడు కాకి మధు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ రంపచోదవరం మండలం పరిధిలో నర్సాపురం నల్ల రాయి క్వారీ వల్ల జరుగుతున్న నష్టాన్ని స్థానిక అధికారులు కప్పిపుచ్చుతూ బాధితులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ క్వారీపై ఫిర్యాదులు చేస్తున్న బాధితులపై దాడులు చేయించడమే కాకుండా, తప్పుడు కేసులు బనాయిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తంచేసారు. బాధితులపై దాడులు చేయించిన ఎమ్మార్వో, మైనింగ్ ఏడి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన బాధితురాలి కుటుంబాన్ని గ్రామ వెలివేత చేపట్టిన గ్రామస్తులపై కేసు నమోదు చేయకుండా అధికారులు పోలీసులు నాటకాలు ఆడుతున్నారని వారు మండిపడ్డారు. సమస్య తప్పుదోవ పట్టించి ఆదివాసులు, ఆదివాసులు కొట్టుకునేలా చేసి ఇరువర్గాలపై కేసులు పెట్టి అధికారులు మైనింగ్ మాఫియా నాటకాలు ఆడుతున్నారని, దీనిపై ఇప్పటికైనా కేసు నమోదు చేయకపోతే అధికారులపై హైకోర్టులో కేసు నమోదు చేస్తామని తెలియజేశారు.

కొయ్యూరు మండలం బత్తులూరు పంచాయతీలో అక్రమంగా నిర్వహిస్తున్న రంగురాళ్ల క్వారీపై స్థానిక అధికారులు మైనింగ్ మాఫీయాతో చేతులు కలిపారని, అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో అక్రమంగా ప్రజలకు హాని చేసే విధంగా కొనసాగుతున్న మైనింగ్ లపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంతల నాగేశ్వరరావు, బొక్కలూరు పంచాయతీ సర్పంచ్ పొట్టిక శ్రీనివాసు, జిల్లా అధ్యక్షులు తీగల బాబూరావు, ఉపాధ్యక్షులు చండా లోహిదాసులు, ఎడ్ల సూర్యనారాయణ, పీతా ప్రసాద్, బల్లెం గంగాభవానీ, పొట్టిగ అర్జున్ రావు, భూసరి సావిత్రి, బచ్చల మంగ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# రావులపాలెం అరటి మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి

మొదటిపేజి తరువాయి

మార్కెట్ యార్డుకు ఉత్తరం వైపున ఏఎంసి ఆధ్వర్యంలో సిసి రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. మార్కెట్ యార్డ్‌బయట రావులపాలెం వెదిరేశ్వరం కాలువవైపు డ్రైనేజీ నిర్మాణం చేపడతామన్నారు,నూతనంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేస్తామన్నారు. వే బ్రిడ్జి నిర్మాణం పనులు చేపడతామని తెలిపారు.

ఆయా పనులకు సంబంధించి త్వరలోనే ప్రతిపాదనలు రూపొందిస్తామన్నారు. ఎమ్మెల్యే బండారుకు రైతులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అర్జీల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**– అర్జీలు పరిష్కార తీరు పారదర్శకంగా, నాణ్యతతో ఉండాలి**
**– రాజమహేంద్రవరం ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజలు సమర్పించిన అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని రాజమహేంద్రవరం ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్ సూచించారు. సోమవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో డివిజన్ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్బంగా వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అందజేసిన అర్జీలను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా శాఖల వారీగా వచ్చిన అర్జీలను పరిశీలించి నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అర్జీల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు, ఉద్యోగులు అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. పీజేఆర్ ఎస్ లో ప్రజల నుంచి అందిన అర్జీల పరిష్కార సరళిపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వహించి క్షేత్రస్థాయిలో ఉత్పన్నమయ్యే సమస్యలకు క్షేత్ర స్థాయిలోనే పరిష్కారమార్గాలు చూపించి అర్జీలు రీఓపెన్‌కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. సోమవారం జరిగిన పీజిఆర్ఎస్ కార్యక్రమంలో 7 దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్టార్టప్ ఐడియాలకు వేదిక రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్

**– రాజమహేంద్రవరం "స్పార్క్" ప్రోగ్రామ్ పోస్టర్ ఆవిష్కరణ**
**– కలెక్టర్ కీర్తి చేకూరి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** సోమవారం బొమ్మూరులోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో ఈ నెల 9 నుండి 11వ తేదీ వరకు "స్పార్క్" పేరిట స్టార్టప్ ఐడియాలు ఉన్న ఔత్సాహిక వ్యాపారవేత్తల కోసం మూడు రోజుల ప్రోగ్రామ్ నిర్వహించబనున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ ప్రోగ్రామ్‌ను ప్రారంభ దశ ఫౌండర్లు, ఇన్నోవేటర్లు, విద్యార్థులు, స్టార్టప్‌లపై ఆసక్తి ఉన్నవారిని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ మూడు రోజుల ప్రోగ్రామ్‌లో మొదటి రోజు బొమ్మూరు లోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో, రెండవ రోజు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, రాజమహేంద్రవరంలో మూడవ రోజు ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ లో నిర్వహించబడుతుందనీ ఆర్టీఐహెచ్ డైరెక్టర్ జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ తెలిపారు. వినూత్న ఆలోచనతో ఉన్న అంకుర సంస్థల ఉనికి – సామర్థ్యం గల బిజినెస్ కాన్సెప్ట్‌గా అభివృద్ధి చేసుకోవడానికి ఈ ప్రోగ్రామ్ చక్కటి అవకాశమని, పాల్గొనేవారికి హబ్ ద్వారా మద్దతు అందించడం జరుగుతుందని ఆర్టిఐహెచ్ హబ్ నోడల్ ఆఫీసర్ టి.వి. సూర్యప్రకాశ్ తెలిపారు. ఈ ప్రోగ్రామ్ ద్వారా యువతలో వ్యాపార నైపుణ్యాలు వృద్ధి చెందుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రోగ్రామ్‌కు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ రాజమహేంద్రవరం డైరెక్టర్ & జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్ , నోడల్ ఆఫీసర్ సూర్య ప్రకాష్‌తో పాటు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

మొదటిపేజి తరువాయి

పరిధిలో రూ.85 లక్షల అంచనాతో నిర్మించనున్న సీసీ,బీటీ రోడ్డు నిర్మాణానికి మంత్రి సుభాష్ శంకుస్థాపన చేశారు. అదే గ్రామంలో రూ.8లక్షలతోనూతనంగా నిర్మించిన త్రాగునీరు పైపులైను, పంపుహౌస్, అలాగే రూ.2.80 లక్షలతో ఏర్పాటుచేసిన త్రీఫేస్ ట్రాన్స్ఫార్మర్ ను మంత్రి సుభాష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేనఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె.రాంబాబు, డిప్యూటీ ఎంపీడీవోలు చక్రపాణి,ఎం.సత్య నారాయణ మూర్తి,ఆరడబ్ల్యూఎస్ ఏఈ,కాజులూరు మండలటిడిపి అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి (డాక్టర్ బాబు), జనసేన అధ్యక్షులు బొండావెంకన్న, సర్పంచ్ గుబ్బల మౌనిక నాగరాజు, సెక్రటరీ ఎస్.చంద్రశేఖర్, ఏపీవో వెంకటలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పద్మ రూప, ఆర్అండ్‌బి ఏఈ ప్రసన్న, ఎలక్ట్రికల్ ఏఈ వీర్రెడ్డి, చుండ్రు వీర్రాజుచౌదరి, వనుం వీరబ్రహ్మం, దంతులూరి వంశీ, దాట్ల బుచ్చిబాబు, మేడిశెట్టి వీర వెంకట సత్యనారాయణ, డీసీ విజయ గోపాల్ రాజు, వంశీ రాజు, బొండారామకృష్ణ,కోలంక సొసైటీ అధ్యక్షులు, బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అర్జీని పరిశీలించి క్షేత్రస్థాయిలో సేవలు అందించాలి

మొదటిపేజి తరువాయి

త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో వివిధ స్థాయిలలో పిజిఆర్ఎస్ నిర్వహిస్తున్నామనిచెప్పారు. అత్యంతపారదర్శకంగా,జవాబుదారీతనంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అర్జీలు సమర్పించినవారికి సంతృప్తికర పరిష్కారం చూపాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందన్నారు. అర్జీల పరిష్కారంలో అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అర్జీదారులపట్ల సంయమనం ఓర్పుతో వ్యవహరించి సావధానంగా సమస్యలను వినాలన్నారు ఫిర్యాదుల ఆడిటింగ్ నక్రమంగా పూర్తి చేయాలని, నమస్య పరిష్కార అధికారి (గ్రీవెన్స్ రెడ్రెన్సల్ అథారిటీ) స్వయంగా ఎండార్స్మెంట్ ఇవ్వాలని చెప్పారు. అర్జీ దారుల నుంచి వచ్చిన ప్రతి ఫీడ్ బ్యాక్‌ను నిశితంగా పరిశీలించి సంబంధిత అధికారికి సూచనలు ఇవ్వాలన్నారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి ప్రసంగిస్తూ అర్జీదారులతో సంబంధిత అధికారి మర్యాదగా ప్రవర్తించాలని, ఎండార్స్మెంట్ తప్పకుండా ఇవ్వాలని చెప్పారు. వ్యవహారశైలి, పరిష్కార విధానం సరిగ్గా లేవన్న అభిప్రాయం అర్జీదారుల నుంచి ఎట్టిపరిస్థితుల్లోనూ రాకూడదని స్పష్టం చేశారు. రీఓపెన్ చేసిన ఫిర్యాదులపై ప్రత్యేకంగా దృష్టిసారించి, త్వరితగతిన పరిష్కరించాలని చెప్పారు. వివిధ అంశాలకు సంబంధించిన అర్జీల పరిష్కారంలో సంతృప్త స్థాయిని పెంచాలన్నారు. విజన్ ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి నియోజకవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళిక యూనిట్ క్రియాశీలతకు సమిష్టిగా కృషిచేయాలన్నారు. స్వర్ణాంధ్ర విజన్తో పాటు కీలక ప్రగతి సూచికలపై కూడా దృష్టి సారించాలని సూచించారు. అర్జీల న్నింటిని క్షుణంగా పరిశీలించి గడువులోగా పరిష్కరించాలని ఆమె ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.మాధవి, డ్వామా పిడి ఎస్.మధుసూదన్, సమగ్ర శిక్ష ఏపిసి జి.మమ్మీ, డిఎల్‌డివో రాజేశ్వరరావు, జిల్లా అధికారులు, వికాస జిల్లా మేనేజర్ జి.రమేష్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్ పీజీఆర్ఎస్‌లో 213 అర్జీలు స్వీకరణ

మొదటిపేజి తరువాయి

మరియు మున్సిపల్ కమిషనర్లు హాస్టళ్లను ప్రత్యక్షంగా పరిశీలించి నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆహార & పౌర సరఫరాలు, పోలీసు హెూం వంటి శాఖలకి చెందిన అర్జీలు ఎక్కువగా వస్తున్నట్లు తెలిపారు. భూసంబంధిత సమస్యలు, రేషన్ సరఫరా, రోడ్లు, శానిటేషన్ వంటి అంశాలపై ప్రజలు ఎక్కువగా ఫిర్యాదులు చేశారనీ, ఆయా శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

**–శాఖల వారీగా అర్జీల వివరాలు:**సోమవారం కలెక్టరేట్‌లో స్వీకరించిన 213 అర్జీలలో రెవెన్యూ శాఖకు అత్యధికంగా 105 అర్జీలు అందగా, పంచాయతీ రాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖకు 49, హెూం శాఖకు 18, వినియోగదారుల వ్యవహారాలు – ఆహార&పౌర సరఫరాలకు 22, మున్సిపల్ పరిపాలనకు 7అర్జీలు వచ్చాయి. వ్యవసాయం 5, పాఠశాల విద్య 4,ఎనర్జీ 3,హౌసింగ్ 2, నీటి వనరులు 2 అర్జీలు అందాయి. ఇతర శాఖలుపరిశ్రమలు, మహిళ&శిశు సంక్షేమం, అటవీ, జంతు సంరక్షణ తదితర శాఖలకు తక్కువ సంఖ్యలో అర్జీలువచ్చి, మొత్తం 213 గ్రీవెన్స్‌లు నమోదు అయ్యాయి.

# జాతీయస్థాయిలో ఒక మైలురాయిలా నిలిచేలా పోటీలు







**– కేరళ తరహా టూరిజంలా కోనసీమ అభివృద్ధి చెందాలి**
**– పర్యాటక కేంద్రాలు, ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధి**
**– నభూతో నభవిష్యతి అన్నట్లుగా సంక్రాంతి సంబరాలు**
**– సంక్రాంతికి జరగనున్న డ్రాగన్ పడవ పోటీల బ్రోచర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు ప్రతిష్టాత్మకంగా కేరళ తరహాలో కోనసీమ కూడా టూరిజం పరంగా అభివృద్ధి చెందాలని అందుకు ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురం లాకుల వద్ద సోమవారం సంక్రాంతికి నిర్వహించనున్న డ్రాగన్ పడవల పోటీలు, ఈత పోటీలకు సంబంధించిన బ్రోచర్, పోస్టర్, లోగోల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ఆర్డీవో పి శ్రీకర్, కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్, వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆకుల రామకృష్ణ, కె.వి.సత్యనారాయణ రెడ్డి తదితరులతో కల్సి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్రేయపురం లాకుల వద్ద ఆత్రేయపురం తాడిపూడి వంతెన వద్ద గత సంవత్సరం కంటే మిన్నగా డ్రాగన్ పడవల పోటీలు, ఈత పోటీలు, రంగవల్లుల పోటీలు గాలిపటాల పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ డ్రాగన్ పడవల పోటీలు నభూతో న భవిష్యత్తు అన్నట్లుగా జరగనున్నాయని తెలిపారు. ఇందుకోసం కంపెనీని సైతం రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. గత సంవత్సరం జరిగిన డ్రాగన్ పడవల పోటీలు, ఈత పోటీలు అందరినీ ఆకర్షించాయని, పర్యాటకులను ఆకట్టుకున్నాయన్నారు. వాటిని మించేలా ఈ ఏడాది జాతీయస్థాయిలో డ్రాగన్ పడవల పోటీలు జరపాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. సంక్రాంతి పండుగ ముందే వచ్చిందా అన్న రీతిలో, ఈ ప్రాంతం అంతా టూరిజం పరంగా అభివృద్ధి చెందే విధంగా వాడపల్లి వెంకన్న కొలువుదీరిన ఈ ప్రాంతంలో సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పేరిట పెద్ద ఎత్తున నిర్వహించడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులు అందించడానికి ఆలోచన చేస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ మహేశ్ కుమార్ కూడా ప్రత్యేకంగా శ్రద్ధ పెడుతున్నారన్నారు. ప్రభుత్వం, స్పాన్సర్స్ సహకారంతో స్థానికంగా ప్రసిద్ధి పొందిన ఆత్రేయపురం పూతరేకులు, మామిడి తాండ్ర, బొబ్బట్లు కండ్రిగ కోవా, నార్కెడ్ మిల్లి పచ్చళ్ళు మొదలైన వాటితో ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు జరుగుతుందన్నారు. వాటన్నిటికీ విస్తృతమైన మార్కెటింగ్ లభించడానికి దోహదం చేస్తుందన్నారు. ఈ ప్రాంతం టూరిజం పరంగా కేరళ తరహాలో అభివృద్ధి చెందడానికి ఈ డ్రాగన్ పడవల పోటీలు దోహదం చేస్తాయని తెలియజేశారు.

అనంతరం బ్రోచర్, లోగోలను ఆవిష్కరించి, పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ & బి డిఈ రాజేంద్రప్రసాద్, ఆర్టీసీ డిపో మేనేజర్ వై.వి.వి.వి. ఆన్ కుమార్, హెడ్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గంగుమళ్ళ శ్రీనివాస్, కెనాల్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.వెంకటేశ్వర రావు, సిఐ విద్యాసాగర్, ఎమ్మార్వో టీఆర్ రాజేశ్వరరావు, ఇరిగేషన్ ఏవి మాధవ్, ఎస్సై రాము, ఎప్డిఓ డేవిడ్‌రాజు, ముళ్ళపూడి భాస్కరరావు, కాయల జగన్నాథం, కుసంపూడి రామకృష్ణంరాజు వెచ్చ అనిల్ కుమార్, జోజ్జవరపు హరిబాబు, పి.ఎస్.రాజు, ముదునూరి రాం బద్ర రాజు, దండు సీతారామరాజు, తోట రజిని, నరాలశెట్టి వెంకన్న, చిటికెన సత్య నారాయణ, పెదం వెంకన్న, దొడ్డపనేని త్రినాధరావు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు ఎమ్మెల్యే చొరవతో విద్యా శాఖకు సమకూరిన స్థలం

**– స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఆత్రేయపురం విద్యాశాఖ కార్యాలయానికి ఎట్టకేలకు స్థలం సమకూరింది. విద్యాశాఖ కార్యాలయానికి 55 లక్షలు నిధులు మంజూరైనా ఇప్పటివరకు స్థలం సమకూరలేదు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్థల పరిశీలన చేసి ఎమ్మార్వో కార్యాలయం పక్కనున్న స్థలం అణువుగా ఉందని గుర్తించారు. అందరికీ ఆమోదయోగ్యం కావడంతో భవనం నిర్మించేందుకు చర్యలు చేపట్టారు. స్థలం ఇవ్వడానికి సహకరించిన ఆర్డీవో పి.శ్రీకర్, తహసీల్దార్ టి.ఆర్.రాజేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యేకి ఎంఈఓ వరప్రసాదరావు, యుటిఎఫ్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, సొసైటీ అధ్యక్షులు ముదునూరి రాంబద్ర రాజు, మండల అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణంరాజు,కూటమి నా యకులు ఆకుల రామకృష్ణ, ముల్లపూడి భాస్కరరావు, వెచ్చ అనిల్ పాల్గొన్నారు.

# మహాకవి సుబ్రహ్మణ్యం భారతి జన్మ వారోత్సవాలు



**గోపాలపురం,మేజర్‌న్యూస్ :** గోపాలపురం మండలం జగన్నాధపురం గ్రామంలో నందు జిల్లా పరిషత్ పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పి.ఆనంద్ ఇషాక్ అధ్యక్షతతో సోమవారం మహాకవి సుబ్రహ్మణ్య భారతి జన్మ వార్షికోత్సవం పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ భాషలు వేరైనా భావం ఒకటే అని, మనటికవి భారతి వారు సాహిత్య సంపాదను పురస్కరించుకొని భారతీయ భాష ఉత్సవం నిర్వహించామని ఆయన తెలిపారు. భారతీయ 32 భాషల్లో ప్రాణిత్యం ఉందని, 11వ ఏటే మహాకవిగా గుర్తింపు పొందారని ఆయన కొనియాడారు. విద్యార్థులు సుబ్రహ్మణ్య సుబ్రహ్మణ్యం స్ఫూర్తి కలిగి తెలుగు భాష పట్ల అంకితభావం కలిగి ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.పద్మజ జి.చంద్రశేఖర్, హెచ్‌ఎం గంగాధర్, సీఆర్పీ నాగరాజ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్ ఘనంగా హ్యాపీ క్లబ్ ప్రోగ్రాం




**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల పట్ల గౌరవం గురువులు పట్ల శ్రద్ధ భక్తులు క్రమశిక్షణ పట్టుదల కలిగి ఉండాలని శ్రీ చైతన్య ప్రిన్సిపాల్ జగదీష్ తెలిపారు. సోమవారం శ్రీ చైతన్య పాఠశాలలో ఫస్ట్ క్లాస్ విద్యార్థులకు న్యూ అడాప్షన్ ప్రోగ్రాం లో భాగంగా హ్యాపీ క్లబ్ అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు జి. జగదీష్ అధ్యక్షత వహించి ఉపన్యాశించారు. విద్యార్థులు క్రమశిక్షణగా ఉండాలని, పెద్దలపట్ల ఎలా గౌరవంగా ఉండాలి, ఇంటి వద్ద తల్లిదండ్రులకు వారి పనులలో కూడా సహాయం చేస్తూ, వారి పనులు వారే చేసుకుంటూ, క్రమశిక్షణగా ఉంటూ, చదువుల పట్ల శ్రద్ధ వహించాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రీజనల్ ఇన్చార్జ్ ఎం.వి.ఎల్. నరేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు మొదట గురువు తల్లిదండ్రులేనని, విద్యార్థుల పట్ల ప్రేమ క్రమశిక్షణ నేర్పరి భావం కలిగి ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు వారి అనుభవాలను పంచుకున్నారు. ప్రైమరీ ఇన్చార్జ్ జి.బేబీ కుమారి, డీన్ నాగేంద్ర, సి బ్యాచ్ ఇంచార్జి మూర్తి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ రాజేశ్వరి, ఎం.రాజు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొని హ్యాపీ క్లబ్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 'ఎస్ఎస్ఏ' సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించాలి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో సర్వ శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ యస్.బొజ్జిరెడ్డి తదితరులు విజ్ఞప్తి చేసారు. గిరిజన విద్యార్థులకు క్వాలిటీ విద్య అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం సర్వ శిక్ష అభియాన్ ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తవుతుందని, ఈనేపథ్యంలో సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని రంపచోడవరం ఐటీడీఏ ఆధ్వర్యంలో విద్యా శాఖా అధికారులు, సిబ్బందితో నిర్వహించాలని ఐటీడీఏ పిఓ ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అదేవిధంగా 2000 సంవత్సరంలో అప్పటి ప్రధాన మంత్రి వాజ్‌పాయ్ ఎస్ఎస్ఏ ప్రోగ్రాన్ని ప్రారంభించారన్నారు. 2001 సంవత్సరంలో గిరిజన ప్రాంత బాల బాలికలకు మెరుగైన విద్యను అందించే విధంగా సర్వ శిక్ష అభియాన్ ద్వారా పైలెట్ ప్రాజెక్టు రంపచోడవరం ఐటీడీఏలో ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా ఎస్ఎస్ఏ ప్రోగ్రాం ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 18వ తేదీన సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ యస్.బొజ్జిరెడ్డి, ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత తోపాటు మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, డిఎన్ మూర్తి, మల్లిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఫణీంద్ర ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారికి వినతి పత్రాన్ని సమర్పించారు. అదేవిధంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జిరెడ్డి పలు సమస్యలు ప్రాజెక్ట్ అధికారికి వివరించి, ఆయా సమస్యలు పరిష్కరించాలని ప్రాజెక్టు అధికారికి ఆయన విజ్ఞప్తి చేసారు.

సూర్య www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# ప్రజల కష్టాల్లో 'మంత్రి సుభాష్' తోడు




**– ఆపదలో ఉన్న ఇద్దరు మహిళలకు తక్షణ ఆర్థిక సాయం**
**– పింఛన్లు మంజూరు అయ్యేవరకు నేనే ఇస్తానన్న మంత్రి**

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటిని వేగంగా పరిష్కరించడమే లక్ష్యంగా రాష్ట్ర కార్మికశాఖమంత్రివాసంశెట్టి సుభాష్ సోమవారం రామచంద్రపురంలోని తన క్యాంపుకార్యాలయంలో 'ప్రజాదర్బార్'కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ తమ మానవత్వాన్ని చాటుకుంటూ, ఆపదలో ఉన్న ఇద్దరు మహిళలకు తక్షణ ఆర్థిక సహాయం అందించి, వారికి భరోసా కల్పించారు.

**మంత్రి గొప్ప మనసు**

**వితంతు పింఛను మంజూరయ్యే వరకు నేనే ఇస్తాను!**

మంత్రి ప్రజాదర్బార్‌కి షేక్ మల్లికా బేగం అనే మహిళ వితంతు పింఛను మంజూరు చేయాలని మంత్రికి అర్జీ సమర్పించారు. ఆమె పరిస్థితిని అర్థం చేసుకున్న మంత్రి సుభాష్ తక్షణమే స్పందించి, ఆమెకు రూ.4,000 ఆర్థిక సహాయం అందించారు. అంతేకాకుండా, పింఛను మంజూరు అయ్యే వరకు ప్రతినెలా తానే స్వయంగా పింఛను ఇస్తానని ఆమెకు హామీ ఇవ్వడం విశేషం.

**అనారోగ్యంతో ఉన్న బాలుడి తల్లికి రూ. 5,000 ఆర్థిక సాయం**

అలాగే, కాజులూరుకు చెందిన కొప్పిరెడ్డి దుర్గాదేవి తన కుమారుడు కొప్పిరెడ్డి కుమార్ సూర్య గంగ ఆరోగ్య పరిస్థితి బాగోలేదని వినతి పత్రాన్ని సమర్పించారు. వెంటనే మంత్రి సుభాష్ ఆ మహిళకు అండగా నిలబడి, తక్షణ వైద్య ఖర్చుల కోసం రూ. 5,000 ఆర్థిక సహాయం అందించి ఉదారతను ప్రదర్శించారు.

**మంత్రి సుభాష్‌హామీ..** ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ... ప్రతి సోమవారం ప్రజాదర్బార్‌తో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టేందుకు ప్రతి వారం ప్రజాదర్బార్ నిర్వహిస్తామని తెలిపారు.

**త్వరితగతిన పరిష్కారం..** ప్రధానంగా పింఛన్లు, రేషన్ కార్డులు వంటి వాటిపై వచ్చిన దరఖాస్తులను వర్గీకరించి, వాటిని వెంటనే సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో..** అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేస్తామని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, రామచంద్రపురం రూరల్, కాజులూరు, కె.గంగవరం మండలాల టిడిపి అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, మేడిశెట్టి రవికుమార్, చవ్వాకుల నారాయణమూర్తి, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, కూటమి పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని సహకార ఉద్యోగుల ధర్నా



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** సహకార సంఘాల ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ... సోమవారం పిఠాపురం స్థానిక డిసిసిబి బ్రాంచ్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు డి శేషాబాబ్జి, బ్రాంచ్ డైరెక్టర్ కాకినాడ జిల్లా వైస్ ప్రెసిడెంట్ అంబటి సూర్యనారాయణరెడ్డిలు మాట్లాడుతూ... జిఓ నెం 36 వెంటనే అమలుపరిచి ఉద్యోగస్థులందరికి ప్రొసిడింగ్స్ ఇచ్చి డి.ఎల్.ఎస్.ఎఫ్ ఏర్పాటుతో జీతభత్యాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి 5 సంవత్సరాలకు వేతన సవరణ చేయవలసి ఉందని, కానీ అది నేటికీ జరగలేదని, 2019, 2024 పెండింగ్ లో వున్న వేతన సవరణలు చేయాలని, అప్పటివరకు మధ్యంతర భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రాట్యుటీ చట్టాన్ని అమలుపరిచి చట్ట ప్రకారం గ్రాట్యుటీ చెల్లింపులు చేయాలని, సహకార సంఘా లలో పనిచేసే ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులకు అమలు అయ్యే రిటైర్మెంట్ వయస్సు అమలు పరుచుకోవచ్చని చట్టంలో ఉందని, దానిని అమలు చేయాలన్నారు. ఉద్యోగులకు 5 లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య బీమా కల్పించాలని, ప్రతి ఉద్యోగికి రూ. 20 లక్షలు టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించి కుటుంబాలకు భరోసా కల్పించాలన్నారు. 2019 తరువాత సంఘాలలో చేరిన ఉద్యోగులను రెగ్యులర్ చెయ్యాలని కోరారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ మహేష్ కుమార్ కి వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో సిఈఒ లు కెవి రాఘవ, ఎ.రాంబాబు, ఎ.సత్య నారాయణ, ఎం.వీరభద్రరావు, ఈశ్వరుడు, ఎన్.కామేశ్వరరావు –బాబీ, వడిశెట్టి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి

– 17మందికి రూ.15.97 లక్షల చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సుభాష్

రామచంద్రపురం,మేజర్‌న్యూస్ : వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న నిరు పేద వర్గాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసా కల్పిస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో 17 మందికి రామచంద్రపురం నియోజకవర్గ పరిధిలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.15లక్షల 97వేల244 రూపాయలు చెక్కులు బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ వైద్య ఖర్చులు భారమైన పేదవారికి కొండంత భరోసాగా, మానవతా దృక్పథంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలుస్తున్నారని, ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తూ ప్రజల ఆరోగ్య పరి రక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలో లేని అనేక రకాల చికిత్సలకు లక్షల రూపాయలు ఖర్చు చేసి ఇబ్బంది పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి భరోసాగా నిలుస్తోందని,నియోజకవర్గంలో కోట్లాది రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేయించి బాధిత కుటుంబాలకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, తెలుగుదేశం పార్టీ రామచంద్రపురం రూరల్, కె.గంగవరం,కాజులూరు మండలాల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, మేడిశెట్టి రవికుమార్, చవ్వాకుల నారాయణమూర్తి, పార్టీ సీనియర్ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దంగేటి గౌరీ శంకర్, వనుం వీరబ్రహ్మం,టేకుమూడి సత్యనారాయణ,గడి గోవిందు,చంద్రశేఖర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## దుప్పట్లు పంపిణీ చేసిన సూర్యోదయ హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సమితి సభ్యులు



**అన్నవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం గ్రామం పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు సూర్యోదయ హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సమితి సభ్యులు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సత్య దేవా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.రామ్మోహనరావు, మ్యాథ్స్ లెక్చరర్ రంగనాయకులు, కామర్స్ లెక్చరర్ లోవరాజు, ఇంగ్లీషులో లెక్చరర్ సూరిబాబు, ఎకనామిక్స్ లెక్చరర్ అర్జున్‌రావు, ఎస్.ఆర్.రెసిడెన్సీ అధినేత వినోద్, సూర్యోదయ సంస్థలో ఉన్న సభ్యులు పాల్గొన్నారు.

## 'మాదిగల ఆత్మీయ కలయిక' విజయవంతం చేయండి

**– ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** డిసెంబర్ 11వ తేదీన అమలాపురం కొంకాపల్లి సత్తెమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో జరగబోవు "మాదిగల ఆత్మీయ కలయిక" కార్యక్రమం విజయవంతం చేయుటకు అమలాపురం పట్టణంలోని ప్రీతి లాడ్జిలో సోమవారం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ మాట్లాడుతూ మాదిగ సోదరులు సోదరీమణులు అక్క చెల్లెలు ఆడపడుచులు అందరూ డిసెంబర్ 11వ తేదీ ఉదయం 10 గంటలకు అమలాపురం కొంకాపల్లి శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో నిర్వహించే "మాదిగల ఆత్మీయ కలయిక"కు పార్టీలకు అతీతంగా, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి మాదిగ సోదరులు భారీ ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసి మాదిగల ఐక్యతకు నిరూపించుకొని తద్వారా రాజకీయంగా, సామాజికంగా ఎదుగుదలకు అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ రవీందర్, మడికి శ్రీరాములు, బదుగు శ్రీను, పలివెల మోహన్‌రావు, పలివెల నాగేంద్రప్రసాద్, ఆకుమర్తి దుర్గారావు, ఆనంద్ శేఖర్, మల్లవరపు శ్రీను, ఉందుర్తి ప్రసాద్, ఆకుమర్తి సత్యనారాయణ, రాయి ధనరాజు, ఉండ్రాజవరపు చిన్న, ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ దంసూరి, ఎంఆర్పీఎస్ ప్రెసిడెంట్ సవరపు భైరవమూర్తి, ఎంఎస్పి డిస్ట్రిక్ రిప్రజెంటేటివ్ ఎన్. సత్యనారాయణ, ఎంపిఎస్ డిస్ట్రిక్ట్ రిప్రజెంటేటివ్ ఆకుమర్తి మోహన్, మంద రామకృష్ణ, ఉండపల్లి ఎలియా, గంపల ప్రసాద్, చుట్టుగుల్ల కిషోర్, పెదపూడి శ్రీను, నేదునూరి నేతనీల్, ముసూడి నరసింహమూర్తి, సిహెచ్.రాధాకృష్ణ, ముసూడి బాలాజీ, ప్రేమ్ కుమార్, ఎల్ ప్రసాద్, సిహెచ్ సురేష్, కె.రాఘవులు, కె.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జెసి అపూర్వ భరత్



**కాకినాడ,మేజర్‌న్యూస్:** కాకినాడ నూతన జాయింట్ కలెక్టర్‌గా శనివారం బాధ్యతలు స్వీకరించిన అపూర్వ భరత్ సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# చదువుతో పాటు వ్యక్తిగత భద్రతకి ప్రాధాన్యం

- బాలికల భద్రతకు ప్రాధాన్యత..
- ఐదేళ్లుగా పాఠశాలలో కరాటేలో ఉచిత శిక్షణ
- జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచడం అభినందనీయం
- బ్లాక్, బ్రౌన్, గ్రీన్ బెల్ట్ సాధించిన విద్యార్థులకు అభినందన సభ
- శ్రీ ఆదిత్య స్కూల్ డైరెక్టర్ వెంకట్, ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి



ఎటపాక,మేజర్‌న్యూస్ : విద్యార్థులకు చదువుతో పాటు వ్యక్తిగత భద్రత అవసరమని, సమాజంలో పరిస్థితులు అధ్వానంగా మారుతున్నాయని, రక్షణ కరువైందని, అందుకే ఉచితంగా కరాటే శిక్షణ ఇస్తున్నట్టు శ్రీ ఆదిత్య స్కూల్ డైరెక్టర్ కడియాల వెంకట్, ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ఉత్తమ ప్రతిభ పనపరిచిన విద్యార్థులకు ప్రత్యేక అభినందన సభ సోమవారం నిర్వహించారు. తెలంగాణ పరిధిలోని ఖమ్మం జిల్లా కేంద్రంలో సుమన్ చోట కాన్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం జాతీయస్థాయి కరాటే పోటీలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పోటీల్లో పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు పాల్గొని గతంలో వారు సాధించిన బెల్టులు అధిరోహించి మరో స్థాయిలో చేరారు.

దీంతో పాఠశాల యాజమాన్యం అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం చదువు మాత్రమే కాదని భవిష్యత్తులో ఉపాధి అవకాశాలకు కరాటే దోహదపడుతుందన్నారు. గత ఐదేళ్లుగా ఈ శిక్షణ కొనసాగుతుందన్నారు.ప్రతీ ఏటా పోటీల్లో విద్యార్థులు పాల్గొంటూ వారి ప్రతిభ చూపుతున్నారని గుర్తు చేశారు. ఎనిమిదో తరగతి విద్యార్థిని సాయి అనన్య బ్లాక్ బెల్ట్ సాధించిన రికార్డ్ నెలకొల్పిందన్నారు. అల్లూరి జిల్లాలో మొదట బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థిగా నిలిచిందన్నారు. ఎనిమిదో తరగతి విద్యార్థిని దీప్తి బ్రౌన్ బెల్టు, మూడో తరగతి విద్యార్థి రోహిత్ గ్రీన్ బెల్ట్ సాధించారన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్య కోసం నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. తల్లిదండ్రులు తగిన విధంగా స్పందించి పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి విద్యార్థి అన్నీ విషయాలపై అవగాహన కలిగి ఉండేలా చర్యలు తీసుకుంటున్నామ న్నారు. అనంతరం కరాటేలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు, మెడల్స్ అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి మల్లిక, శ్రీనివాసరావు, సంధ్య, ప్రసన్న జ్యోత్స్న, వరలక్ష్మి, నమ్రత, నాగేంద్రమ్మ, శివదేవి ఇమాన్సి, వెంకటలక్ష్మి, జయంతి, వాసవి శివాని, శ్రీనివాస్, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# టెక్నాలజీకి అనుగుణంగా వాహనాలు

## - రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్

**అమలాపురం, మేజర్ న్యూస్ :** నేటి ప్రపంచంలో నూతన టెక్నాలజీకి అనుగుణంగా రూపుదిద్దుకుంటున్న సరికొత్త వాహనాల వైపు ఎక్కువ శాతం ప్రజలు మొగ్గు చూపుతున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. అమలాపురం రూరల్ మండలం భట్నవిల్లిలో నూతనంగా ఏర్పాటుచేసిన లక్ష్మీ హ్యుందాయ్ కంపెనీ షోరూమ్‌ను సోమవారం మంత్రి సుభాష్ ప్రారంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన టెక్నాలజీతో హ్యుందాయ్ షోరూం వాహనాలను తయారు చేస్తుందన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో కస్టమర్లకు అందుబాటులోకి తీసుకువచ్చిందని వివరించారు. అన్ని రకాల సేవలు అందుబాటులో ఉన్నాయనీ షోరూం యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమానికి లక్ష్మీ హ్యుందాయ్ చైర్మన్ కంభంపాటి రామ్మోహన్ రావు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అమ్ముడా చైర్మన్ అల్లాడి స్వామి నాయుడు,కిమ్స్ విద్యా సంస్థల చైర్మన్ కలిదిండి చైతన్య రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, టీడీపీ సీనియర్ నాయకులు గంధం పల్లంరాజు, బీజేపీ జిల్లా కార్యదర్శి మోకా సుబ్బారావు, గోపాలకృష్ణరాజు, జగ్గప్ప రాజు, నల్లా పవన్, నల్లా శ్రీధర్, ఆర్‌డిఏస్ ప్రసాద్, రాజమండ్రి ఆపరేషన్ హెడ్ సునీల్ కుమార్, సేల్స్ మేనేజర్ సత్యమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లోని విఫలం

- ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య
- శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స ధ్వజం

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని,అందుకు వ్యతిరేకంగా చేపట్టిన 'కోటి సంతకాల సేకరణ'కు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందని శాసన మండలి ప్రతిపక్ష నేత, వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ అన్నారు. సోమవారం సాయంత్రం రావులపాలెం సి.ఆర్.సి. ఆడిటోరియంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి అధ్యక్షతన జరిగిన పార్టీ జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో బొత్స ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్య-వైద్య వ్యవస్థ ప్రజాసేవ కోసం ఉండాలని, కానీ కూటమి ప్రభుత్వం పాలిటి సంస్థలకు వైద్య కళాశాలలు అప్పగించే దిశగా అడుగులు వేస్తోందని బొత్స ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య విద్య ప్రైవేటు చేతుల్లోకి వెళితే సాధారణ ప్రజలకు వైద్యం మరింత అందనంత ఖరీదవుతుందని హెచ్చరించారు. కూటమి నిర్ణయానికి వ్యతిరేకంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కోటి సంతకాల సేకరణలో భాగంగా పొందిన సంతకాల రిజిస్టర్లను ఈ నెల 10వ తేదీన జిల్లా కేంద్ర కార్యాలయాలకు, అనంతరం 15వ తేదీన పార్టీ రాష్ట్ర కార్యాలయానికి తరలిస్తామని తెలిపారు. అనంతరం 17వ తేదీన గవర్నర్‌ను కలిసి ప్రజాభిప్రాయాన్ని అధికారికంగా అందజేస్తామని వెల్లడించారు.ఇండిగో విమానాల సమస్యపై స్పందించిన బొత్స, సంక్షోభం వల్ల దేశ ప్రతిష్ఠ ప్రపంచవ్యాప్తంగా దెబ్బతిన్నదని, ఒక వ్యక్తి నిర్లక్ష్యంతో దేశం అవమానానికి గురైందని విమర్శించారు. అది తెలుగువాడే కావడం మరింత బాధాకరమని పేర్కొన్నారు.



ఈ సమావేశంలో మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, పినిపే విశ్వరూప్, తోట త్రిమూర్తులు, చెల్లిబోయిన వేణుగోపాలకృష్ణ, ఎమ్మెల్సీ బొమ్మి ఇస్రేల్, మాజీ ఎంపీ చింతా అనురాధ, మాజీ ఎమ్మెల్యేలు పాములు రాజేశ్వరి, దేవి పొన్నాడ సతీష్, జక్కంపూడి రాజా, జక్కంపూడి విజయలక్ష్మి, పిల్లి సూర్యప్రకాష్, పాటి శివ, చెల్లిబోయన శ్రీనివాస్, ఒంటెద్దు వెంకన్న నాయుడు, గొల్లపల్లి డేవిడ్ రాజు, సాకా ప్రసన్నకుమార్, కర్రి నాగిరెడ్డి, కర్రి అశోక్ రెడ్డి, మార్గం గంగాధర్, కుడుపూడి శ్రీనివాస్, కనుమూరు శ్రీనివాసరాజు, గుడపాటి రమాదేవి, ప్రవీణ్ కుమార్, కుండా అన్నపూర్ణ, సాకా మణి కుమారి, కొప్పిశెట్టి వాసు, జిల్లా నాయకులు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది విధుల నిర్వహణలో అలసత్వం వహించరాదు

- ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని జి.ఎస్.డబ్ల్యు.ఎస్. సిబ్బంది విధుల నిర్వహణలో అలసత్వం వహించరాదని ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ సూచించారు. సోమవారం పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయంలో జి.ఎస్.డబ్ల్యు.ఎస్. డిప్యూటి ఎంపిడిఓ వై.శ్రీహరి ఆధ్వర్యంలో మండలంలోని సచివాలయాల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ తెలుపుతూ సచివాలయ సిబ్బంది, ఉదయం, సాయంత్రం రెండు సార్లు బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదు చేయాలని, సర్వేలో అందరూ సచివాలయ ఉద్యోగులు పాల్గొనాలని, సర్వేలన్ని సకాలంలో పూర్తి చేయాలని ఎంపిడిఓ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఓలు జి.శేఖరరెడ్డి, జి.ఎస్.డబ్ల్యుఎస్. డిప్యూటి ఎంపిడిఓ వై.శ్రీహరిలు పలు అంశాలపై సచివాలయ సిబ్బందితో సమీక్షించారు.

## సిఐటియు అఖిల భారత మహాసభను విజయవంతం చేయండి



పెద్దాపురం, మేజర్ న్యూస్ : డిశంబర్ 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్టణంలో జరుగుతున్న సిఐటియు అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు కమిటి ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ సెంటర్‌లో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సిరిపురపు శ్రీనివాస్, ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు చింతల సత్యనారాయణ, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వడ్డి సత్యనారాయణ, తైనాల శ్రీను, తాడిశెట్టి గంగ, అప్పన్న, సత్యనారాయణ, సిఐటియు నాయకులు నీలపాల సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిఐటియు నాయకులు శ్రీనివాస్, సూరిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవడం కోసం కార్మిక హక్కుల కోసం జరుగుతున్న మహాసభలను విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఏలేశ్వరంలో సహకార సంఘాల ఉద్యోగులు నిరసన



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** జిల్లా సహకార బ్యాంకు వద్ద తమ దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం కోరుతూ సహకార సంఘ ఉద్యోగులు నిరసన చేపట్టారు. ఏలేశ్వరం, లింగంపర్తి, రాజవొమ్మంగి, అడ్డతీగల (ఎల్లవరం),ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఆధ్వర్యంలో ఈ నిరసన చేపట్టారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారించాలని నినాదాలు చేపట్టారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఏలేశ్వరం శాఖ మేనేజరుకు అందజేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించని యెడల ఉద్యమం తీవ్ర తరం చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.జివో నెంబర్ 36 వెంటనే అమలు చేయాలన్నారు. 2019-2024 వేతన సవరణ వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రాడ్యూటీ యాక్ట్ ప్రకారం అమలు చేయాలని, 2019 తరువాత చేరిన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరారు. సొసైటీ లాభ నష్టాలతో సంబంధం లేకుండా జీతాలు ఇవ్వాలని, సంఘాలకు షేరుధనంపై ఇవ్వాల్సిన 6% డివిడెంట్ వడ్డీ,చెల్లించాలని ఈ సందర్భంగా మీడియాతో తెలిపారు.ఈ కార్యక్రమంలో లింగంపర్తి సొసైటీ సీఈఓ,ఏలేశ్వరం మండల సీఈవోయా కో కన్వీనర్ ఉప్పలపు విజయ్ కుమార్ రాజు,సహకార సంఘాల సీఈఓలు జ్యోతుల శ్రీనివాస్,జె గోపాల కృష్ణ,ఎ మణిరాజు,కో-ఆపరేటివ్ జిల్లా యూనియన్ అధ్యక్షులు కె ఆదినారాయణ, సహచర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతీవారం ప్రజాసమస్యల పరిష్కార వేదికపై సమీక్ష





– ఐటీడీఏ పీవో స్మరణ్ రాజ్

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ప్రతీ సోమవారం ఉదయం 9 గంటల 30 నిమిషాలకు వివిధ శాఖల సెక్టార్ అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)పై సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందని రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ తెలిపారు. స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో వివిధ శాఖల సెక్టార్ అధికారులతో ప్రాజెక్ట్ అధికారి పీజీఆర్ఎస్ పై సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని గిరిజన సమస్యలపై వచ్చిన దరఖాస్తులు, పిజిఆర్ఎస్ ద్వారా వచ్చిన సమస్యల దరఖాస్తులు కంప్యూటర్ లో లాగిన్ అయి పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని, పరిష్కారం కానివి పరిష్కారం అవ్వలేదని తెలియజేస్తూ దరఖాస్తులు క్లోజ్ చేయాలన్నారు. పరిష్కారం కాని దరఖాస్తులు వివరాలు సంబంధిత దరఖాస్తుదారునికి తెలియజేయాలన్నారు. వచ్చిన సమస్యల దరఖాస్తులు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు.

**గ్రీవెన్స్‌లో సమస్యలపై వినతులు..**రంపచోడవరం ఐటిడిఏ సమావేశపు హాలులో వివిధ శాఖల అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్, ఏపీఓ జనరల్ డిఎన్ వి రమణ, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ. శ్రీనివాసరావు, సబ్ కలెక్టర్ వారి కార్యాలయం పరిపాలన అధికారిని యం.సావిత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ఈ వారం సుమారు 136 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను పిఓ ఆదేశించారు. వై.రామవరం మండలంలో సుమారు 30 గ్రామాలకు చెందిన పదో తరగతి పాసైన విద్యార్థులకు చవిటి దిబ్బలు గ్రామంలో గురుకుల జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, అదేవిధంగా గురుకుల జూనియర్ కళాశాల ఏర్పాటు కొరకు గొర్లె రాజేష్ బాబు సుమారు రెండు ఎకరాల భూమి ఈ ప్రాంత గిరిజనులు చదువుకునే విధంగా ఉచితంగా ఏర్పాటు చెయ్యడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారికి గొర్లె రాజేష్ బాబు, ఎంపీపీ ఆనంద్, జడ్పిటిసి వెంకటలక్ష్మి, వేదుళ్ళ లచ్చిరెడ్డి, సర్పంచ్ బచ్చల చిన్న అమ్ములు, రమేష్ రెడ్డి, బి.మణికుమార్ దరఖాస్తు ప్రాజెక్ట్ అధికారికి అందజేయడం జరిగింది. రాజవొమ్మంగి మండల కేంద్రంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేసి, ఈ ప్రాంతంలోని గిరిజన యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు సుమారు 50 ఎకరాల భూమి గుర్తించి ఏర్పాటు చేయాలని వంతు బాలకృష్ణ దరఖాస్తు సమర్పించారు. వై.రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని 10 గ్రామాల గిరిజనులకు పూర్తిస్థాయిలో త్రాగునీరు అందించే విధంగా వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేయాలని సారంకోట అబ్బాయి రెడ్డి దరఖాస్తు సమర్పించారు. ముసురుమిల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీలో 86 కుటుంబాలకు పూర్తిస్థాయిలో త్రాగునీరు అందించే విధంగా వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని పీసా ఉపాధ్యక్షులు మిర్తివాడ వీరబాబు, సిరిసం కృష్ణ దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# విజన్ యాక్షన్ ప్లాన్ లక్ష్యాల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** విజన్ యాక్షన్ ప్లాన్‌కు సంబంధించి నిర్దేశించిన కీ ఫర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (కేపీఐ) వివిధ శాఖలకు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని జిల్లాకలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, ట్రైనీ కలెక్టర్ మానీషా ఇతరశాఖల జిల్లాస్థాయి అధికారులతో విజన్ యాక్షన్ ప్లాన్ లక్ష్యాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయిలో ఐదేళ్ల కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. రానున్న మూడు రోజులలో జిల్లాస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, తమ శాఖలకు సంబంధించిన కీ ఫర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (కేపీఐ) కింద నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా సక్రమంగా వివరాలు అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు,సీపీవో పీ.త్రినాథ్, ఇతర అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కిమ్స్‌లో 3వ ప్రపంచ తెలుగు మహాసభలు

– కిమ్స్ అధినేత చైతన్య రాజు



**అమలాపురం, మేజర్ న్యూస్ :** చైతన్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో అమలాపురం కిమ్స్ ప్రాంగణంలో 3వ ప్రపంచ తెలుగు మహా సభలు శనివారం మరియు ఆదివారం తేదీలలో రెండు రోజులపాటు నిర్వహిసున్నట్లు చైతన్య మరియు కిమ్స్ విద్యా సంస్థల స్థాపకులు మరియు చైర్మన్ కె.వి.వి సత్యనారాయణ రాజు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం నాడు కిమ్స్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సదస్సులో మాట్లాడుతూ ఈ ప్రపంచ తెలుగు మహా సభలు మన తెలుగు ప్రజలందరి పండుగగా భావించి ప్రతి ఒక్కరు ఈ మహా సభలు ఘనంగా జరిపేందుకు తమ వంతు తోడ్పడాలని కోరారు. ఈ సభల గోడ పత్రికను నవంబరు 30 వ తేదీన అనేక మంది ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, తెలుగు పండితులు, పాత్రికేయులు మరియు తెలుగు భాషాభిమానుల సమక్షంలో ఆవిష్కరించామని తెలిపారు. గత రెండు ప్రపంచ తెలుగు మహా సభలను రాజమహేంద్రవరంలో ఘనంగా నిర్వహించామని, వాటికి తెలుగు ప్రజల నుండి వచ్చిన విశేష స్పందన, ఆదరణలతో చాలా సంతోషం కలిగిందని, ఈ 3వ ప్రపంచ తెలుగు మహా సభలను కూడా మరింత ఘనంగా అమలాపురం కిమ్స్ ప్రాంగణంలో నిర్వహిస్తామని చైతన్య రాజు తెలిపారు. అనేక మంది కవులు, సాహితీవేత్తలు, కళాకారులు మరియు రాజకీయ ప్రముఖులను ఈ కార్యక్రమాలకు ఆహ్వానిస్తున్నామని, విద్యా సాహితీ సమావేశాలు జరుగుతాయని మరియు తెలుగు భాష వికాసానికి పాటుపడిన అనేక మంది ప్రముఖ పండితులను మరియు కళాకారులను సన్మానించడం జరుగుతుందని ఆయన తెలిపారు.రెండు రోజులపాటు నాలుగు వేదికలపై జరిగే ఈ మహా సభలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామని, తెలుగు సాంప్రదాయ కళలు, సాంప్రదాయ పిండి వంటలు గురించి తెలిపే ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని, షుమారు లక్ష మందికి పైగా ప్రతి రోజు ఈ కార్యక్రమాలలో పాల్గొంటారని అంచనా అని ఆయన తెలిపారు. పాత్రికేయులను కూడా ఈ మహా సభల నిర్వహణ విషయంలో సూచనలు మరియు సలహాలు అడిగి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

ఈ మహా సభలలో విద్యార్థులకు తెలుగు భాష ప్రావీణ్యంలో అనేక అంశాలలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయడం ద్వారా చిన్నారులలో తెలుగు భాషాభిమానాన్ని పెంపొందించి భావితరాలకు తెలుగు భాష తియ్యదనాన్ని అందించి తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రపంచ తెలుగు మహా సభలు అత్యంత వైభవంగా, ఎప్పటికీ చరిత్రలో నిలిచి పోయేలా నిర్వహించాలని తమ ఆకాంక్ష అని, ఈ మహా యజ్ఞానికి తెలుగు వారందరు తెలుగు వారి పండుగగా భావించి, పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 5 అర్జీలు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 5 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు.ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ ఏఓ మాధవరావు, ఎడిఏ దైవకుమార్, డిఎల్‌పిఓ కార్యాలయ ఏఓ మైథిలి, ఎ.ఎస్.డబ్లూఓ. వాణి, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## భాజపా బీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పైల



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** పైల సుభాష్ చంద్రబోస్కి భారతీయ జనతా పార్టీ, రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షుడిగా ఈయొక్క నియామక పత్రం రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ గారి సూచనలు మేరకు,రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా అధ్యక్షులు రోంగల గోపి శ్రీనివాస్, నిర్ణయం మేరకు ఈ యొక్క నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది,ఈ నియామక పత్రం అందించడం పట్ల భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా ఓబీసీ వివిధ అనుబంధ సంఘాలు నాయకులు భారతీయ జనతా పార్టీ, శ్రేణులు పైల.సుభాష్ చంద్రబోస్,కి శుభాకాంక్షలు. తెలియపరిచినారు, ఈ సందర్భంగా బోస్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల , ఎన్నికలలో 2029లో పార్టీ బలోపేతానికి ఓబీసీ నాయకులమైన మేము పార్టీ. అభివృద్ధికి , అహర్నిశము శ్రేయోబద్ధుడనై పార్టీకి కృషి చేస్తానని ఈ సందర్భంగా బోసు పేర్కొన్నారు, బోస్కు ఈ పదవి పట్ల భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు, మరియు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు, పూర్వాధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ , ఉమ్మిడి వెంకట్రావు, సీనియర్ నాయకులు సింగిలిదేవి సత్తిరాజు, ఏలేశ్వరం టౌన్ అధ్యక్షులు పైల అయ్యప్ప, ఏలేశ్వరం రూరల్ మండలం అధ్యక్షులు ప్రత్తిపాడు మండల అధ్యక్షులు ఊటా వీరబాబు, శంఖవరం మండల యువమోర్చా,సోము.సత్తిబాబు, రౌతులపూడి మండల అధ్యక్షులు లౌడ్ శ్రీను, ప్రతిపాడు నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు కూరాకుల.రాజా, చిత్రా పాపారావు, పతివాడ వెంకటేశ్వర రావు,బండారు సూరిబాబు, ఊటా శ్రీను, బాలిపల్లి చక్రి, ఏలేశ్వరం మండలం యువ నాయకుడు గరికి నాగు, తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మున్సిపల్ పిజిఆర్ఎస్‌కు ఒక అర్జీ



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం పురపాలక సంఘ కార్యాల యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహి చిన ప్రజా సమస్యల పరి ష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి ఒక అర్జీ వచ్చినట్లు మున్సిపల్ కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వచ్చిన అర్జీను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆదినారా యణ, ఆర్ఐ గంగాధరరావు, మున్సిపల్ సిబ్బంది సుభాషిణి, విజయ్‌కుమార్, సుజాత, వెంకటలక్ష్మి, పాటంశెట్టి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే గోదావరి పుష్కరాలను ముందస్తు ప్రణాళికతో విజయవంతం చేయాలి

- మంత్రి దుర్గేష్ కీర్తి కిరీటంలో గోదావరి పుష్కరాలు ఒక గీటురాయిగా మిగులుతాయి
- పర్యాటకశాఖ మంత్రిగా సమర్థవంతంగా ముందు చూపుతో పనిచేయుచున్న మంత్రి దుర్గేష్
- రాబోయే పుష్కరాలకు సంబంధించి ముక్కామల బ్రహ్మకుండ క్షేత్రం అభివృద్ధికి పలు సూచనలు చేసిన శ్రీధర్ స్వామీజీ



**పెరవలి, మేజర్ న్యూస్ :** రాబోయే గోదావరి పుష్కరాలను ముందస్తు ప్రణాళికతో విజయవంతం చేయాలి అని బ్రహ్మకుండ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన ముక్కామల పుష్కర స్నానానికి విచ్చేసే లక్షలాది భక్తులకు మౌలిక వసతులు కల్పనకు మంత్రి దుర్గేష్ చొరవ తీసుకోవాలని ముక్కామల శ్రీధర్ స్వామీజీ అన్నారు.ముక్కామల గ్రామానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను ముక్కామల శ్రీధర్ స్వామీజీ కలిసి రాబోయే పుష్కరాలకు సంబంధించిన ఏర్పాట్లను పుష్కర్ ఘాట్లలో తీసుకోవలసిన ముందస్తు అవసరాలను మంత్రి దుర్గేష్ దృష్టికి తీసుకువచ్చారు. డిసెంబర్ 8వ తేదీ సోమవారం మేజర్ న్యూస్ ప్రతినిధి సలాది ఉదయ భాస్కర రావు తో ముక్కామల ఆశ్రమంలో శ్రీధర్ స్వామీజీ మాట్లాడుతూ సమర్థుడు ముందుచూపు కలిగిన మంత్రి దుర్గేష్ కీర్తి కిరీటంలో విజయవంతంగా జరిగే రాబోయే గోదావరి పుష్కరాలు ఒక గీటురాయిగా మిగులుతాయి అన్నారు. పర్యాటకశాఖ మంత్రిగా సమర్థవంతంగా ముందు చూపుతో పనిచేయుచున్న మంత్రి దుర్గేష్ రాబోయే పుష్కరాలకు సంబంధించి భక్తుల రద్దీని తట్టుకోవడానికి ముక్కామల బ్రహ్మకుండ క్షేత్రం లోని పుష్కర ఘాట్లను ముక్కామల నుండి ఉమ్మడివారిపాలెం వరకు విస్తరించాలని రద్దీకి తగినట్లుగా రహదారుల నిర్మాణం టాయిలెట్ల నిర్మాణం మంజూరు చేయాలని శ్రీధర్ స్వామీజీ కోరారు. గోదావరి స్నానానికి ప్రధానమైన స్నాన ఘట్టాలు రెండుగా పురాణాలు చెబుతున్నాయి అన్నారు. అవి ఏమిటంటే రాజమహేంద్రవరంలోని కోటిలింగాలు రేవు రెండవది ముక్కామల బ్రహ్మగుండ క్షేత్రంలోని రేవు అన్నారు. గోదావరికి 64 పుణ్య తీర్థాలు ఉన్నాయి ఇవి ఎక్కడెక్కడ ఉన్నాయి అనేటువంటి విషయం గౌతమి మహత్యం అనే పురాణంలో చాలా విశేషంగా చెప్పబడుతుంది అన్నారు. అయితే ఇక్కడ ముక్కామల బ్రహ్మ గుండ క్షేత్రం విషయంలోకి వచ్చేసరికి మనకి రెండు పుష్కరాలు క్రితం 5 లక్షల మంది పుష్కర స్నానం చేస్తే గత పుష్కరాలకి 15 లక్షల మంది పుష్కర స్నానాలు చేశారు ఇది గవర్నమెంట్ రికార్డు ప్రకారం నమోదైన సంఖ్య అన్నారు. ముక్కామల బ్రహ్మకుండ క్షేత్రానికి పుష్కర స్నానం నిమిత్తం వచ్చే వారికి వచ్చిన ఆశ్రమం తరపున అన్న ప్రసాదం భక్తుల సహకారంతో గతంలో అందించడం జరిగింది అని ఇప్పుడు రాబోయే పుష్కరాలకి ఒక మహాయాగాన్ని చాలా విశేషంగా నిర్వహించడమే కాకుండా పెద్ద వాళ్ళందరిని, స్వామీజీలు, పీఠాధిపతులు, మఠాధిపతులు, అఘోరాలు అలాగే ఆకాడాలను కూడా ఆహ్వానిస్తున్నాం అన్నారు. మా అంచనా ప్రకారంగా సుమారు 40 లక్షల మంది వరకు ప్రజలు ముక్కామల బ్రహ్మ కుండ క్షేత్రంలో గోదావరి స్నానం చేస్తారు అనుకుంటున్నామని ప్రసారమాధ్యమాల ద్వారా ముఖ్యమైన ముక్కామల బ్రహ్మకుండా మహా క్షేత్రాన్ని చాలా విశేషంగా బహుళ ప్రచారం చేయడం జరిగింది అన్నారు. ప్రభుత్వం వారు పుష్కరాల్ని వైభవంగా నిర్వహించే ప్రయత్నం చేస్తున్నారు కనుక ఈ ముక్కామల బ్రహ్మ గుండ క్షేత్రాన్ని కూడా ప్రత్యేకంగా దృష్టిలో ఉంచుకొని ఈ ఘాట్ ల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. మాకు ముక్కామల ఉమ్మడివారిపాలెం గ్రామాలలో రెండు చిన్న ఘాట్లు గతం నుండి ఉన్నాయని ఈసారి ఎంత ఎక్కువ మంది వచ్చినా అందుకు తగ్గ సదుపాయాలు చూడాల్సినటువంటి అవసరం ఉంది అన్నారు. గత పుష్కరాల సమయంలో ఆడవాళ్లు శానిటరీకి బాగా ఇబ్బంది పడ్డారు సరియైన మరుగుదొడ్లు లేక బట్టలు మార్చుకునే వసతులు లేక కొంత ఇబ్బంది పడ్డారనే విషయాన్ని మంత్రి దుర్గేష్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి దుర్గేష్ తప్పకుండా ఏం చేయాలో ఆలోచించి చేస్తామని ఒకసారి ఘాట్లను పరిశీలించి ముందస్తుగా తగు ఏర్పాట్లు చేద్దాం అని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారని శ్రీధర్ స్వామీజీ తెలియజేశారు.

# ఘనంగా పాస్టర్స్ ఐక్య గ్లోరియస్ క్రిస్మస్



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రభువు విశ్వాసపాత్రులందరూ జరుపుకునే పండుగ క్రిస్మస్ అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.వాడపాలెం సీడబ్ల్యూఏ గ్రౌండ్ లో జరిగిన కొత్తపేట మండల పాస్టర్స్ ఐక్య గ్లోరియస్ క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.పేదప్రజల కోసం కష్టపడుతున్న ప్రతీ ఒక్కరికీ ప్రభువు ఆశీస్సులు ఉంటాయన్నారు.పాస్టర్స్ ఫెలోషిప్ భవన నిర్మాణానికి తప్పక కృషి చేస్తానని తెలిపారు.ఆలమూరులో సైతం పాస్టర్స్ ఫెలోషిప్ భవన నిర్మాణానికి ఈ మధ్యే శంకుస్థాపన చెయ్యడం జరిగిందన్నారు.రెవ.సామ్యూల్ జయరాజు,బిషప్ చిరంజీవిరాజు,ప్రెసిడెంట్ బిషప్ అడపా ప్రసాద్,వడ్డీయ్య స్పర్జన్,బిషప్ ప్రభాకర్ రావు,తదితర పాస్టర్లు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టుమిషన్ల కోసం ఎదురుచూస్తున్న మహిళలు




- పెరవలి మండలంలో 134 మంది శిక్షణ పొందిన మహిళలు
- 90రోజుల శిక్షణకు గాను ఆటో ఖర్చులకే రూ.9 వేల ఖర్చు
- సర్టిఫికెట్లు కూడా అందలేదని ఆవేదన

**పెరవలి,మేజర్న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేసే పథకం కింద శిక్షణ పూర్తయిన 54వేల మంది మహిళలు ఇంకా కుట్టుమిషన్ల కోసం ఎదురుచూస్తున్నారు. మహిళలకు చేయూతని అందిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా బలపడుతుందని ఈ పథకము ద్వారా మహిళలకు కుట్టు మిషన్లలో శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లు ఇవ్వడం ద్వారా ఆ కుటుంబానికి చేయూతని అందించాలని ధ్యేయంతో ఈపథకాన్ని ప్రవేశపెట్టారు. బీసీ కార్పొరేషన్ ద్వారా ఈ కుట్టు మిషన్ శిక్షణను ఇద్దరు టీచర్లను నియమించుకుని పెరవలి మండలంలో అన్ని గ్రామాలకు చెందిన 134 మంది మహిళలకు రెండు బ్యాచ్లుగా 90 రోజులపాటు పెరవలి ఎంపీడీవో కార్యాలయం వద్ద శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణకు పెరవలి మండలం నలుమూలల గ్రామాల నుండి రావడానికి రానుపోను ఆటో ఖర్చుల కింద 6 వేల రూపాయల నుండి 9 వేల రూపాయలు వరకు ఖర్చయిందని శిక్షణ పొందిన మహిళలు వాపోతున్నారు. 90 రోజుల శిక్షణ పూర్తి చేసుకున్నప్పటికీ తమకు ఇంకా సర్టిఫికెట్లు కూడా రాలేదని వారు వాపోయారు. శిక్షణా సమయంలో అంకితభావంగా ప్రతిరోజు వచ్చి టైలరింగ్ శిక్షణ తీసుకున్నది తమ కాళ్లపై తాము నిలబడి తమ కుటుంబాలను పోషించుకోవాలనే ఉద్దేశంతో ఎన్నో వ్యయప్రయాశలకు గురైన వచ్చామని కావున ప్రభుత్వ పెద్దలు తమ మొర ఆలకించి తమకు వెంటనే ఉచిత కుట్టు మిషన్లు అందించాలని శిక్షణ పొందిన మహిళలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## టిడ్కో రుణాలు రద్దు చేయాలని ఐద్వా ఆధ్వర్యంలో ధర్నా




**సామర్లకోట, మేజర్ న్యూస్ :** టిడ్కో రుణాలు రద్దు చేయాలని కోరుతూ సోమవారం సామర్లకోట మున్సిపల్ కార్యాలయం ఎదుట ఐద్వా అధ్వర్యంలో లబ్ధిదారులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీ రమణి, జిల్లా అధ్యక్షులు బులక్ష్మీ లు మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు టిట్కో రుణాలను రద్దు చేస్తామని హామీని మరిచారన్నారు. లబ్ధిదారుల వాటా రూ లక్ష కట్టించుకొని 10 10 సంవత్సరాల తర్వాత ఇంటి సందుకు చేశారని 3లక్షల బ్యాంకు రుణం ఇచ్చి 20 సంవత్సరాల పాటు లోను చెల్లించాలంటూ బ్యాంకు, మెప్మా సిబ్బంది ఇబ్బందులకు గురి చేస్తున్నారని తక్షణం బ్యాంకు రుణాలను రద్దు చేయాలని లేకుంటే లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఫ్లాట్లను రద్దు చేయాలని కోరుతున్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్యకు సమస్యలతో కూడిన వినతి పత్రాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడ్కో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు రమేష్ లేదు

- టీడీపీ పొలిట్ బ్యూరో రెడ్డి సుబ్రహ్మణ్యం



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** వైసిపి నాయకుడు మాజీ మంత్రి జోగి రమేష్ మద్యం అవినీతి కేసులో శిక్షార్హుడే అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం ధ్వజమెత్తారు.జోగి రమేష్ చేసిన తప్పును కులానికి ఆపాదించి మాట్లాడటం సిగ్గు చేటని ఆయన మండిపడ్డారు.?రెడ్డి సుబ్రహ్మణ్యం మీడియాతో మాట్లాడుతూ మద్యం అవినీతి కుంభకోణంలో అడ్డంగా దొరికిపోయి రిమాండ్కు వెళ్లిన సంగతి రాష్ట్రంలో అందరికీ తెలుసని,ఇప్పుడు ఆ విషయాన్ని కొంతమంది వైసీపీ నాయకులు కులాన్ని అడ్డుపెట్టుకుని మాట్లాడుతున్నారని అన్నారు.తప్పు చేసి ఆధారాలతో దొరికిపోయిన వ్యక్తి జోగి రమేష్ కేవలం బీసీ కులంలో పుట్టినంత మాత్రాన వారిని రిమాండ్కు పంపించి శిక్షించడం సమంజసం కాదు అనడం కులానికి ఏమాత్రం సంబంధం లేదన్నారు.బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు రమేష్ లేదని రెడ్డి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి క్యాబినెట్లో ఉండగా బీసీల మీద అనేక అత్యాచారాలు,అఘాయిత్యాలు జరిగినా ఏనాడైనా బీసీల గురించి ఆలోచించాడా,స్పందించాడా అని నిలదీశారు.?టీడీపీ అధికారంలోకి వచ్చాక బీసీలకు ఏం న్యాయం చేస్తుందో చెప్పడానికి తాము సిద్ధంగా ఉన్నామని రెడ్డి సుబ్రహ్మణ్యం ప్రకటించారు.మేము తెలుగుదేశం పార్టీలో ఉండి బీసీలకు జరుగుతున్న అన్యాయాలను ఏ విధంగా వ్యతిరేకించాం,అధికారంలోకి వచ్చాక ఆ బీసీలకు ఏం న్యాయం చేస్తున్నాం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నామని సవాళ్లు విసిరారు.

## ఎస్ఎఫ్ఐ మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని నాయకులు స్థానిక పిఠాపురం ఆర్ఆర్ బి హెచ్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, మండల కార్యదర్శి కె. సిద్ధు మాట్లాడుతూ... రాష్ట్రంలో అనేక విద్యా సమస్యలు ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం వల్ల చాలామంది విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. జీవో నెంబర్ 77 రద్దు చేసి పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వెయ్యాలని, ప్రభుత్వ కళాశాల ప్రైవేటీకరణ ఆపాలని, హాస్టల్లో చదువుకుంటున్న విద్యార్థులకు మెస్ అండ్ కాస్మొటిక్ చార్జీలను పెంచాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలని, విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులు, విద్యార్థుల సమస్యలపైన ఈనెల 12,13,14 తేదీలలో తిరుపతిలో జరగబోయే ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర మహాసభల్లో చర్చిస్తామన్నారు. విద్యార్థులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు వడ్డీ కాసులు, మండల నాయకులు జాన్, రాము, సాయి లక్ష్మీ, సిరి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో 16,053 సూక్ష్మ పరిశ్రమలు

- 1.28 లక్షల ఉద్యోగాలు
- రూ.614 కోట్లు సబ్సిడీ
- పార్లమెంట్‌లో ఎంపీ సానా సతీష్ బాబు ప్రశ్నకు కేంద్రం సమాధానం



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధి అవకాశాల పెంపు, గ్రామీణ మరియు పట్టణ యువత స్వయం ఉపాధి అంశాలపై రాజ్యసభలో ఎంపీ సానా సతీష్ బాబు ప్రశ్నించారు. గత ఐదేళ్లలో ప్రధాన మంత్రి ఉపాధి సృష్టి కార్యక్రమం (పిఎంఈజిపి) అమలు వివరాలను కేంద్రాన్ని ఆయన కోరారు. దీనికి రాజ్యసభలో స్పందించిన కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి సుశ్రీ శోభా కరంద్లాజే, పిఎంఈజిపి ఒక కేంద్ర పథకం కావడంతో రాష్ట్రాల వారీగా బడ్జెట్ కేటాయింపులు ఉండవని, డిమాండ్ ఆధారంగా నిధులు విడుదల చేస్తామని తెలిపారు. 2020–నవంబర్ 2025 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్‌కు రూ.614 కోట్ల మార్జిన్ మనీ సబ్సిడీ విడుదల చేసినట్లు ఆమె వివరించారు. ఈ ఐదేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 16,053 సూక్ష్మ పరిశ్రమలు స్థాపించబడ్డాయని, వాటి ద్వారా సుమారు 1.28 లక్షల ఉద్యోగాలు సృష్టించబడ్డాయని చెప్పారు. ఈ పథకం ద్వారా ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు అధిక ప్రాధాన్యం లభించిందని, అలాగే ఎస్సీ, ఎస్టీ,ఓబీసీ, మహిళా లబ్ధిదారులకు గణనీయమైన భాగస్వామ్యం ఉన్నట్లు మంత్రి స్పష్టం చేశారు. తయారీ రంగంతో పాటు సేవల రంగంలోనూ పెద్ద ఎత్తున యూనిట్లు ఏర్పడినట్లు తెలిపారు.

కాకినాడ జిల్లా విషయమై ప్రత్యేకంగా అడిగిన ప్రశ్నకు సమాధానంగా, 2022–23లో జిల్లా ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు 319 సూక్ష్మ పరిశ్రమలకు పిఎంఈజిపి కింద సహాయం అందించామని, అవి తయారీ మరియుసేవల రంగాలకు సంబంధించినవని కేంద్ర మంత్రి వెల్లడించారు.

ఈ ప్రశ్న ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో యువత ఉపాధి, గ్రామీణ పారిశ్రామిక అభివృద్ధి, పారదర్శక పాలన పట్ల ఎంపీ సానా సతీష్ బాబు నిబద్ధత మరోసారి స్పష్టమైంది.

## పౌష్టికాహారంతో బాలలకు మేధోసంపత్తి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** బాల్య దశలో బలమైన పోషక విలువలు గల ఆహారాన్ని అందిస్తే మేధోసంపత్తి కలుగుతుందని ప్రాణిక్ హీలింగ్ వైద్యురాలు ఎం.వరలక్ష్మి పేర్కొన్నారు. రమణయ్యపేట కొత్తూరు అంగన్వాడి కేంద్రంలో జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. పిల్లలకు పౌష్టికాహారాన్ని అందజేస్తే వయసు వచ్చేటప్పటికి ఆరోగ్యవంతమైన వ్యక్తులుగా కనబడతారన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందజేస్తున్నందున వాటిని సద్వినియోగ పరుచుకోవాలని వరలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్, అంగన్వాడీ కార్యకర్త పరంజ్యోతి, చింతపల్లి సుబ్బారావు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, ఎస్.శ్రీ నగేష్, దివ్య పాల్గొన్నారు.

## సమస్యల సత్వర పరిష్కారమే పిజిఆర్ఎస్ లక్ష్యం

- పాడా పీడి శ్రీనివాసరావు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే పిజిఆర్ఎస్ లక్ష్యమని పాడా పీడి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పాడా కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో పాడా పీడీ శ్రీనివాసరావు ప్రజలు నుంచి వివిధ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వివిధ అంశాలపై 43 అర్జీలు అందాయని ఇందులో రెవెన్యూ15, హౌసింగ్2, పీఆర్5, మున్సిపాలిటీ–11, ఇతరములు6, ఆఫ్లైన్ దరఖాస్తులు 4 వచ్చాయని తెలిపారు. ఈ అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. అర్జీదార్లు అర్జీల నమోదు, వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలంటే 1100కి నేరుగా కాల్ చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గం మూడు మండలాల ఎంపీడీఓలు, తహశీల్దార్‌లు, మున్సిపల్ కమీషనర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు, శారీరక దారుఢ్యం






**- విద్యార్థులకు రూ.66 వేల క్రీడా పరికరాలు అందజేసిన మంత్రి సుభాష్**

**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం తో పాటు, ఉజ్వల భవిష్యత్తు పొందవచ్చని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం రామచంద్రపురంలోని కృత్తివెంటి పేర్రాజు పంతులు ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసనశెట్టి సుభాష్ చేతుల మీదుగా రూ.66 వేల విలువైన క్రీడా పరికరాలు అందజేశారు. కాకినాడ రోటరీ క్లబ్ ఛైర్మన్ తడాల వీర వెంకట సత్యనారాయణ (బుజ్జి), మహేష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమకూర్చిన ఈ క్రీడా పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. కూటమి ప్రభుత్వం చదువుతోపాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ తడాల బుజ్జి, ఎంఈఓ వీర్రెడ్డి, రోటరీ క్లబ్ సభ్యులు బ్లూస్టార్ రాజా, ముమ్మిడి సత్యనారాయణ, అంకూరి సురానా, డాక్టర్ రేణుక, ఉడుముడి సర్పంచ్ కోటిపల్లి సుబ్బారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం, శివాలయం టెంపుల్ ఛైర్మన్ గణేష్ శర్మ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దంగేటి గౌరీ శంకర్, టేకుమూడి సత్యనారాయణ, అన్నయ్యపేట గ్రామ టిడిపి అధ్యక్షుడు మంగా కోటేశ్వరరావు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 7 రోజుల్లో సమస్య పరిష్కారం

- జిల్లా ఎస్పీ జి.బింధు మాధవ్ ఆదేశం
- కాకినాడ పోలీసులకు 39 ఫిర్యాదులు
- భూ తగాదాలు, కుటుంబ కలహాలపై ప్రత్యేక దృష్టి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లాలో ప్రజల సమస్యలకు త్వరితగతిన న్యాయం అందించేందుకు పోలీసులు పూర్తి కట్టుబాటుతో పనిచేస్తున్నారని జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ తెలిపారు. సోమవారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో ఎస్పీ బిందు మాధవ్ స్వయంగా ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. ఈ వేదిక ద్వారా మొత్తం 39 ఫిర్యాదులు అందగా, వాటిలో ప్రధానంగా భూ తగాదాలు–11, కుటుంబ కలహాలు– 11, ఇతర విభాగాలకు చెందినవి– 17గా గుర్తించారు.

సత్వర పరిష్కారానికి కఠిన ఆదేశాలు..ఈ సందర్భంగా ఎస్పీ జి.బిందు మాధవ్ సంబంధిత పోలీసు అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. "ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలను నిర్ధారించిన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఫిర్యాదుదారులకు 7 రోజులలోపు విచారణ పూర్తిచేసి, తగిన పరిష్కారం చూపాలి. చేపట్టిన చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలి. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యం" అని కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను న్యాయపరంగా పరిష్కరించడంలో కాకినాడ జిల్లా పోలీసులు రాజీ లేకుండా కృషి చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి డిఎస్పీ సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో ప్రజా పక్షాన ప్రశ్నిస్తున్న ఎంపీలు అభినందనీయులు

- అడబాల రత్న ప్రసాద్



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రజా ప్రాధాన్యతగల అంశాలను ధైర్యంగా ముందుకు తెస్తూ చర్చిస్తున్న ఎంపీలు అభినందనీయులని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ అన్నారు. సోమవారం రమణ య్యపేటలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్‌లు పార్లమెంటులో జాతీయ, రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై దృష్టి పెట్టాలని ఎంపీలకు దిశానిర్దేశం చేసిన నేపథ్యంలో, కాకినాడ పార్లమెంట్ సభ్యుడు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు చురుకైనపాత్ర పోషిస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. పెద్దమల్లాపురంలో నూతన ఐటీడీఏ ఏర్పాటు,రాష్ట్రంలో బోధన ప్రయోగశాలలు స్థాపనపై తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ ప్రశ్నించడం ద్వారా సానుకూల సమాధానాలు పొందడం ప్రశంసనీయం అని రత్నప్రసాద్ పేర్కొన్నారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా నీటి నాణ్యత లెక్కించేందుకు ప్రామాణిక వ్యవస్థ ఏర్పాటు అవసరాన్ని కూడా ఆయన పార్లమెంటులో బలంగా ప్రస్తావించారని చెప్పారు. రాజ్యసభలో సానా సతీష్‌బాబు ప్రస్తావించిన అంశాలు కీలకమైనవని రత్న ప్రసాద్ పేర్కొన్నారు. స్మార్ట్ సిటీ మిషన్ అమలు విధానాలు, జాతీయ ఖనిజ అన్వేషణ నిధి కింద ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న ప్రాజెక్టులపై వివరాలు కోరడం, రాష్ట్రంలో సమగ్ర క్యాన్సర్ చికిత్స సేవలను విస్తరించడం వంటి పౌర ప్రయోజన అంశాలను ఆయన ముందుకు తెచ్చారని తెలిపారు. యువత హాస్టల్స్, పర్యాటకాభివృద్ధికి సంబంధించిన అంశాలపై కూడా ఆయన సానుకూల సమాధానాలను పొందారని చెప్పారు. ప్రజా సమస్యలపై సమగ్ర అవగాహనతో సామాన్య ప్రజల శ్రేయస్సును లక్ష్యంగా పెట్టుకొని పార్లమెంట్ సమావేశాల్లో చురుకుగా పాల్గొంటున్న తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, సానా సతీష్ బాబు నిజంగా అభినందనీయులని అడబాల రత్న ప్రసాద్ ప్రశంసించారు.